# రాజీ

"తిరపతి వెళ్తున్నాన్రా. ఓ మాట చెప్పిపోదా మనొచ్చేను." అంది రాజీ; ఎన్నో ప్రశ్నలు కళ్ళలో పెట్టుకుని నేను చూపుతోనే పలకరిస్తే అన్నీ అర్థమైనట్టు.

మా అక్క; 'రాజీ'. అసలుపేరు రాజేశ్వరి. నాకన్నా యాడాదే పెద్ద. ఈ ఊళ్ళోనే బావగారు మెడికల్ రిప్రెజెంటేటివు. నెలకి ఇరవై రోజులు ఆయనెలాగా ఊళ్ళో వుండరు కదా; ఓ మారు వొచ్చిపోవే అంటే; నేనూ ఆయన్తో క్యాంపులు పోతున్నానంటుంది.

ఈ రావడం నలభై రోజుల తరవాత. వారంనాడు మార్కెట్ దగ్గర బావగారి స్కూటర్ కనబడితే ఆయనెక్కడో ఇందమ్మటే వున్నారు కదా అని వోసారి పలకరిద్దామని రెండు నిమిషాలాగేను. పక్కనే ఉన్న షాపులోంచి ఇవతల పడ్డాది అక్క. బావగారేరీ అన్నాను. ఆయన క్యాంపు. నేనొక్కదాన్నే వొచ్చానంది. అంతే స్కూటర్ నేర్చేసుకుందన్నమాట. ఇవాళేమ్మరి— ఓ మాటు ఇంటికిరా అన్నాను. అబ్బే; టైంలేదు: ఆయన జోకాతో ఎక్స్‌ప్రెస్‌లో వస్తానన్నారు, బండి పట్టుకెళ్ళాలి అని స్కూటర్ గిర్ మనిపించింది,

"ఎవరెవ రెళ్తున్నారు?" అన్నాను సాదాగా. సీదాగా.

"నేనూ బావగారే—"


"మరి ఇల్లు?"

"నిన్ననే మా మామగారొచ్చేరు. శివానందస్వామిగారి ఉపన్యాసాల్ట; ఇవాల్టినుంచీనూ. పదిరోజులుంటారుట్లే."

"ఏం మర్యాద మనిషివే. ఆయన్ని ఇంటికి కాపలా పెట్టడ నువ్వూ అతనూ షికార్లు కొట్టడమూనా! రెండు పూట్లా వంటకూడా చేసుకోమని చెప్పేవా?" అంది మా అమ్మ; చీవాట్లు పెడుతున్నట్టు తెలిసిపోతుందని నవ్వుతో కప్పేస్తూనూ.

"నన్నేంచెయ్యమంటావు? టిక్కెట్లు కొనుక్కొచ్చిమరీ చెప్పేరీ ఈన. అయ్యో ఇల్లు తాళం పెట్టేస్తే మళ్ళీ ఎవడైనా దూరుతాడు కదండీ అంటే. మా అమ్మనీ నాన్ననీ రమ్మని ఉత్తరం రాసేస్లే అన్నారు. ఆ ఉత్తరం అందలేదు గాబోలు; మామగారొక్కరే వొచ్చేరు. మధ్యాన్నం ఎండ పూట రాలేరు గానీ రాత్రిళ్ళు ఉపన్యాసాలయ్యేక ఇలావొచ్చి భోంచేసి వెళ్ళమని చెప్పేన్లే."

మేం ఇద్దరం కలిసే చదువుకున్నాం: ఒకే స్కూల్లోనూ ఒకే కాలేజీలోనూ. నేను పదకొండోయేట సైకిల్ తొక్కడం నేర్చాను. ఇద్దరం ఏడేళ్ళపాటు ఆ సైకిల్ మీదనే వెళ్లేవాళ్ళం.



# భమిడిపాటి రామగోపాలం

ఏదైనా వారోజు ప్రాక్టికల్స్ మూలంగానో స్పెషల్ క్లాసు మూలంగానో ఏదో గంటసేపు కాలేజీలో వుండిపోవలసి వస్తే తను నాదగ్గర కొచ్చి సైకిల్ తీసుకుపోయేసి ఇంటికొచ్చేసేది. అప్పుడప్పుడు పొంతనం కారణాలవల్ల మేం ఇద్దరం ఒకే వాహనం మీద వెళ్ళకూడని రోజులు వస్తే అప్పుడు సైకిల్ తనే వాడేది. ఆ రోజుల్లో ఓ సినిమా పాట వొచ్చింది :

"నీ సుఖమే నే కోరుకున్నా-
నిను వీడి అందుకే వెడుతున్నా" అని.

దానికి పేరడీగా నేను రెండు లైన్లు తయారు చేసేను; 'అక్కపాట' అది :—

నా సుఖమే నే చూసుకున్నా
నను వీడి అందుకే; పొమ్మంటున్నా-"

ఒకటి రెండు రోజులు ఉడుక్కుంది గాని, ఆతరవాత మాత్రం దానికి ఎప్పుడైనా అవసరం వచ్చి నేను చిన్న చిన్న త్యాగాలు చెయ్యవలసి వస్తే ఆ పేరడీ పల్లవి తనే నిర్మొహమాటంగా పాడేసేది...

"ఎన్నాళ్ళు, క్యాంపు" అన్నాను.

"రేపు రాత్రి బయల్దేరతాం. ఎల్లుండి సాయంకాలానికి తిరుపతి. ఆరాత్రి అక్కడ కింద తిరపతిలోనే ఆయన ఫ్రెండింట్లో ఉంటాం. ఆ మర్నాడు అంటే ఇరవై తొమ్మిదో తారీకున పెన్ను కంపెనీ లోకల్ ఏజంటుగారికోసం స్పెషల్ దర్శనం ఏర్పాటుచేస్తారట: తిరుపతి రిప్రజంటేటివ్ గారు కారు తీసుకొస్తారు. కార్లోనే ఎగువకి వెళ్తాం. మళ్ళీ మధ్యాహ్నానికి దిగువకొచ్చి, దర్శనాలైపోగానే మెడ్రాస్ వెళ్తాం. ముప్పయ్యో తారీకు ఒకటో తారీకు మెడ్రాస్‌లో కంపెనీ మీటింగులున్నాయట. కన్నెమరా హోటల్లో ఉంటాం. రెండూ మూడూ తారీకులు సెలవు పెట్టారు. కలిపి మరురా వెళతా. నాలుగు ఆదివారం కలిసి వచ్చింది. ఆ రోజు మద్రాసులో ఉండి ఆ రాత్రి మెయిలెక్కి ఐదో తారీకు మధ్యాహ్నానికి ఇంటికి చేరతాం. ఆ సాయంకాలం గోదావరికి మామగారు వెళ్ళిపోతారు."

"పోట్స్ రాజీ. మొత్తం మీద మీ మామగారు ఇంటికి రావాలా కావాల్సినందుకు ఆయనకి నీ చేత్తో మొత్తం ఎన్ని పూటలు భోజనం పెడుతున్నట్టు? —అమ్మో నాకు సరిగ్గా లెక్క తేలక అడుగుతున్నాను" అన్నాను చప్పట్లు కొట్టి.

"నీ వేళాకోళాలకేం లే-"

నేను సినిమా పాటగాని పేరడీ గాని అనకుండా; కేవలం ట్యూన్లో.. పాడాను.

"స్వామివారి హుండీలో వెయ్యడానికి డబ్బులిస్తాను; శ్రద్ధగా వేస్తావుటే?" అంది అమ్మ లోపలికి వస్తూ.

"అదిగాదు బాజీ;" అంది రాజీ, రాజీధోరణిలో.

"ఏమిటి చెప్పు-"

"ఓ మూడు వందలుంటే సర్దుదూ. మళ్ళీ నింపా కా ఇచ్చేస్తాను."

"అమ్మనే అడుగు. నాదగ్గర డబ్బు వుండదు! నీకు తెలుసుగా."

"అమ్మనడిగితే మళ్ళీ యివ్వననుకుంటుంది. ఒక వేళ నేనిచ్చినా నాదగ్గిర తీసుకోకూడదనుకుంటుంది; ఎంతైనా ఈ ఇంటి ఆడ పిల్లనుకదా అంచేత ఈ తికమకలు తప్పించుకోవడానికి ముందే బేడవేస్తుందని; నిన్నడుగుతున్నాను."

"నీ లాజిక్ తప్పురాజీ. మిగతా విషయాలెలావున్నా ఇంట్లో డబ్బు వుంటే మాత్రం ప్రాణం పోయినాసరే అమ్మ "లే" దని అనదు. "లే" దంటే లేకుండనే పోతుందని; ఎవరో తథాస్తు దేవతలుంటారని అమ్మనమ్మకం. సత్యనారాయణ వ్రతంలో కథ గుర్తుచేస్తుంది."

"ఏమోరా బాజీ. నువ్వే ఎలాగో నాకి అవసరం గడపాలి." అని గునిసింది రాజీ

"అమ్మ దగ్గిర నిజంగానే లేకపోతేనో?"

"ఇద్దరూ ఉద్యోగాలు చేసుకుంటున్నారు ఇద్దరు తెచ్చింది భక్తిగా శ్రద్ధగా అమ్మకే ఇస్తారు. నాన్నారి పెన్షనొటి. ఉండకుండా యెలా వుంటుంది బాజీ? నువ్వడిగి చూడు."

"అలాగంటావా? సరేగాని అమ్మ మేం ముగ్గురం తెచ్చిన డబ్బుని జాగ్రత్తగా దాచేసి పైసాపైసా లెక్క కట్టి ఖర్చుపెడుతూ నెలకో ఇంత వెనకేస్తోందని నేను అనుకోవటం లేదు. ఇంటి ఖర్చు బాగా పెరిగింది. నువ్వున్నప్పుడు తింటున్నట్టే ఇప్పుడూ తింటున్నాం. నువ్వున్నప్పుడు ఉన్నంత మందే ఇప్పుడూ ఉన్నాం. కాని ధరలన్నీ పెరిగి పోయాయికదా. కటాకటిగానే ఉన్నట్లుంది."

"అనుకుంటె అలాగే వుంటుంది. పోనీ ఓ స్కూటరైనా కొనుక్కోలేదు నువ్వు. ఆ ఖర్చు లేదుకదానీకు?" ...అడిగిచూడు బాజీ. నిజంగా అవసరం; చెబుతున్నాను కదా, ఇంకా మెడ్రాస్‌లో ఆ మీటింగ్ ధర్మమా అని ఆయన ఖర్చులు కంపెనీ ఇస్తుంది. మరి ఈ మిగిలిన ప్రయాణాలకి అక్కడేమైనా కొనుక్కోవాలని అనిపిస్తే దానికి ఎలాగా అని నా బాధ."

"సరేలే అడుగుతాను. ఒక వేళ అమ్మ దగ్గిర నిజంగానే లేకపోతే ఇంకెక్కడైనా అడిగైనా సరే ఇవ్వవలసిందేకాదా," అన్నాను.

"ఇంకెక్కడో యెందుకు ? శారద దగ్గిరే ఉంటుంది ఆ మాత్రం బ్లాక్‌మనీ-" అంది రాజీ మరో 'కాకా' నవ్వు విసురుతూ.

నేను నవ్వు విసురులోనే పడి పోయేను గాని శారద దగ్గిర బ్లాక్‌మనీ ఉంటుందనే విసురు పట్టించు కోలేదు ఆక్షణంలో." అవున్లే, తిరపతి దేవుడి దగ్గిరికెళ్తున్నావుకదా, బ్లాక్‌మనీ అయితేనే సమంజసంగా వుంటుంది." అని నవ్వేను.

"నేనన్నదాంట్లో తప్పేమైనా ఉందో లేదో నీకేతెలుస్తుంది.

సమంగా ఆరాతీస్తేను," అని ఈ మాటు ఇంకో రకంగా నవ్వింది రాజీ. "మా ఇంటి పక్క రంగనాథంగారబ్బాయికి కూడా శారద పనిచేస్తున్న బ్యాంక్‌లోనే; అదే రోజున ఉద్యోగం వొచ్చింది. ఇద్దరిదీ ఒక్కటే రాంకు. మరి అతనికి నెలకి పన్నెండు వందల ఎనతయ్యేమిటి; శారదకి తొమ్మిది వందల తొంభయ్యేమిటి ?"

ఓ చేతిలో రెండు కప్పుల కాఫీ ఉన్న ట్రే. రెండో చేతిలో చిన్న పసుపు గుడ్డతో కట్టిన మూటతో: అమ్మ వొచ్చింది.

అమ్మ అక్కడ ఉండిపోయింది. సోఫాలో నా పక్కని చోటుచేసుకుని. రాజీకి ఇంకా అమ్మదగ్గిర డబ్బు సంగతి ప్రస్తావించడం యిష్టం లేద. పావుగంటసేపు ఆకబురూ ఈ కబురూ చెప్పి గడిపింది. "అయ్యో, టాబ్లెట్ వేసుకోవడం మరిచే పోయాను" అని వాలెట్ లోంచి టాబ్లెట్ తీసి మంచినీళ్ళుంటే బావుణ్ణు. ఇది వొట్టినోట మింగుడు పడదు" అందిఅమ్మ లేవలేదు. తనే వెళ్ళి మంచినీళ్ళు తెచ్చుకుంది. రాజీ మాత్ర మింగుతూ వుంటే నాకే ఏదో మింగుడు పడంది గొంతుక్కి అడ్డం పడ్డట్టుయింది.

"నే వెళ్ళున్నాన్రా బాకీ, రేపు పదకొండు గంటలకి మీ ఆఫీసు వేవొస్తాం నేనూ బావగారూను. సీట్లో ఉంటావు కదా."అని అప్పటికి డబ్బు సిద్ధం చెయ్యమన్న మాట సంకేతం చేసి వెళ్ళింది రాజీ.


o o o

'ఆడ పడుచు అర్థమొగుడు' అని వొక నుడికారం వుందని నాకు తెలుసు. శారద దగ్గిర బ్లాక్‌మనీ ఉందని రాజీ సూచించింది. సమంగా ఆరా తీస్తేనాకే తెలుస్తుందని కూడా అంది. రాజీ చూపించిన ఆధారం కూడా సరిగ్గానే ఉన్నట్టుంది. రంగనాథం గారబ్బాయి రాజశేఖరం నాకు తెలుసు, చాలా బుద్ధిమంతుడు. జీతం అంతా పొల్లుపోకుండా తన చేతికొచ్చిన కాస్సేపట్లో వాళ్ళ నాన్నగారికి ఇచ్చేస్తాడు. సిటీ బస్సుకిగాని సినిమాకి గానీ ఇంట్లో చెప్పి మరీ తీసుకుంటాడు.


శారద కూడా అంతే, అయితే వాళ్ళిద్దరూ ఒకే రాంకు లో ఒకే బ్యాంకు లో ఒకే-తేదీని చేరి వుంటే వాళ్ళిద్దరి జీతాల్లో అంత తేడా వుండ కూడదే! ఆఖరికి వ్యవసాయ కూలీల్లో కూడా ఆడమగ విచక్షణ లేకుండా సమానంగా ఇవ్వాలని చట్టం వున్నట్టుంది. బ్యాంకు ఉద్యోగుల మధ్య ఎలా వుంటుంది తేడా?

మా నాన్నగారు రెవెన్యూ డిపార్ట్‌మెంట్ లో పనిచేశారు. రిటైరై ఇన్నాళ్ళయినా ఆయన్ను గురించి ఎంతో మంచిగానే చెప్పుకుంటారు గాని వేరే విధం లేదు. ఆయన సహోద్యోగి శివశంకరం 'గారు' మా వీధి లోనే రెండంతస్తులమేడ కట్టారు. ఎప్పుడైనా ఎదురైతే రెండు నిముషాలు వాళ్ళబ్బాయిల ప్రయోజకత్వం గురించి మాట్లాడతారు. మీనాన్న సత్పురుషుడు అంటారు. మీనాన్న మహాపురుషుడు అంటారు. "అయినా సరే, అతను సత్యకాలం మనిషి." అంటారు. సత్యకాలం అంటే ఏమిటో సత్య లోకం అంటే ఏమిటో తెలుసుగాని అది అప్రయోజకులను గురించి అనే మాటగా అర్థమై "వస్తానండి" అని తప్పుకుంటూ ఉంటాను.

రాజీకి పెళ్ళయి తొమ్మిదేళ్ళయింది. కొత్తలో కొంచెం తరుచుగా వొచ్చారుగాని రాజీ, బావగారు, మా ఇంటికి రావడం బాగా అరుదు. ఊళ్ళోనే ఉన్నాడు కదా అని ఏ పండగ సామలో నో

Introducing




'Sagar' Range

Washing Machines

Geysers

Air Coolers

Samyukta Appliances

Hyderabad Vijayawada.


భోజనానికి రమ్మని చెప్పడానికి వెళ్తే "సారీ— రెండు రోజుల సెలవు కదా అని చిన్న పికారొకటి ప్రోగ్రాం వేసుకున్నాం." అనేస్తారు బావగారు. వాళ్ళిద్దరూ చాలా సరదాగా ఆత్మీయంగా ఉంటారన్నది నిజం. కాశీ నుంచి కన్యాకుమారి దాకా వాళ్ళు చూడని పుణ్యక్షేత్రం లేదు. ఆఖరికి డ్యూటీ మీద క్యాంపెళ్ళినా సరే, ఏ మాత్రం అవకాశం వున్నా ఇద్దరూ కలిసే వెళ్ళిపోతారు. "వెయ్యేళ్ళకి అలాగే వుండాలి. అంత కన్నా మనకి కావలిసిందేముంది?" అంటుంది అమ్మ.

నాకు ఇరవై ఆరో ఏట ఉద్యోగం వొచ్చింది. మా నాన్నగారికి రిటైరయిననాడు ఎంత జీతమో నాకు ఉద్యోగంలో చేరిననాడే అంత. అయితే "ఆ రూపాయలు [illegible]ద్దవిరా బాజీ" అన్నారు గారు. కట్నం ఇవ్వకూడదు; పుచ్చుకోకూడదు- అన్న సూత్రం ఆయన నా చిన్నతనం నుంచీ చెప్పడం నాకు తెలుసు. బావగారు రాజీని చూడ్డానికొచ్చిన మొట్టమొదటి పెళ్ళికొడుకు. "పిల్ల నచ్చింది; మిగతా విషయాలు మాట్లాడుకోండి" అన్నారు బావగారు ఆరోజునే చాలా కులాసాగా "పిల్ల నచ్చితే ఇంక మిగతా విషయాలంటూ ఏమీ ఉండవు నాయనా" అన్నారు నాన్నగారు. అంతే. వాళ్ళ నుంచి మళ్ళీ కబురు లేదు. ఆ వూళ్ళో వున్న మా నాన్నగారి స్నేహితుడు కూడా ఈయన రాసిన ఉత్తరానికి సమాధానం ఇయ్యలేదు, ఆ తరవాత రాజీని మరో నలుగురు పెళ్ళికొడుకులు చూసేరు; సుమారు మూడు నెలల వ్యవధిలో. అంతే. బావగారు ఒక సాయంత్రం మా ఇంటికి వచ్చి ఆ రాత్రి మా ఇంట్లోనే మా నాన్నగారితో బాటు వీధి వరండాలో మాట్లాడుతూ అక్కడే నిద్రపోయాడు. మర్నాడు ఉదయం ఎనిమిది గంటలకి వెళ్ళిపోతూ అమ్మకి నాన్నగారికీ నమస్కారాలు చేసి "ఇంక మీదే ఆలస్యం" అన్నారు; "వస్తాను బాజీ" అని నాతోను "వస్తాను రాజీ" అని అక్కతోనూ చెప్పి, "మనం త్వరలోనే కలుస్తామని ఆశిస్తాను" అంటూ వెళ్ళాడు. అలా ఐంది ఆ పెళ్ళి.

"కట్నం పుచ్చుకోవటం తప్పని మీరు నమ్ముతున్నారు కనక అలాగే చెయ్యండి నాన్నారూ" అని చెప్పేను; నా పెళ్ళి శారదతో స్థిరపడుతున్న సమయంలో, "నెలకు వెయ్యో ఎంతో జీతం తెచ్చుకుంటోంది. ఓ రకంగా యిది కట్నమే. కాని కట్నం కాదు కూడాను. ఇది ఆలోచించే నీకు ఈ సంబంధం స్థిరపరుస్తున్నాను" అన్నారు నాన్నగారు.

ఈ మూడేళ్ళ నుంచీ శారద ఉదయాన్నే లేచి బ్యాంక్ కెళ్ళడానికి టైమయ్యే వరకూ అమ్మకి సహాయపడి నాతో పాటు భోంచేసి వెళ్తుంది. సాయంకాలం ఐదు దాటగానే వొచ్చేస్తోంది. జీతం వొచ్చిన్నాడు అమ్మకి ఇచ్చేస్తోంది. బస్సు చార్జీ నుంచి బట్టల షాపు బిల్లు వరకు ఎంత కావాలంటే అంతా అడిగి తీసుకుంటూంది. ఈ నెల ఇంతే వొచ్చిందా అని నేను గాని అమ్మగాని అడగ లేదు. నాన్నగారికి అసలా విషయాలే అక్కర్లేదు

ఇప్పుడు రాజీ వొచ్చి తనకి మూడు వందలు అవసరమై ఈ ఆడిట్ పెట్టింది. పైగా సమంగా ఆరా తియ్యాలి అని సూచన కూడా చేసింది.

మూడేళ్ళ నుంచీ మూడు వందల చొప్పునైతే కూడా పది

వేలు దాటి వుండాలి బ్లాక్‌మ , అంతా వో దగ్గిర పోగేస్తుందా లేక వాళ్ళన్నయ్యకి పద్ధతిగా పం స్తోందా? మా బావమరది ఏదో ఉద్యోగం చేసుకుంటూ సంసారం గుతున్నాడే గాని నాకున్నంత పాటి స్తోమత కూడా లేదని నాకు లుసు.

కాని ఆరా తియ్యటం, రభస చెయ్యటం ఎంతో అన్యాయంగా తోచింది నాకు, శారద నిజంగా తన జీతం ఇంతా అని చెప్పక పోవటం తప్పే కావచ్చు. కా ఆమెకి స్వంత ఆలోచన అంటూ ఏదైనా ఉండవచ్చునని, అందులో కొంత ఆర్థిక స్వాతంత్ర్యపు ఆలోచన ఉండటంలో తప్పు లేదనీ అనిపిస్తోంది. నేను ఆరా తియ్యడానికి ప్రయత్నించడం తప్పుగా తోస్తోంది.

○ ○ ○

హాల్లోంచి నా గదిలోకి వెళ్లాను. ఏమీ తోచలేదు. అక్కడికి కావలసిన డబ్బు అమ్మని అడగదలచుకోలేదు. నారాయణరావు వడ్డీకి ఇస్తాడు. మళ్ళీ జీతాల్లో ఇచ్చెయ్యొచ్చు. కాని ఆ మేరకి అమ్మ చేతిలో పెట్టేది తగ్గుతుంది. అమ్మ అడగదు; తక్కువెందుకిచ్చావని. ఓసారి కళ్ళెత్తి చూస్తుంది, జరిగిందంతా అప్పుడైనా చెప్పి తీరాలి. రాజీ కులాసాగ కాలం గడుపుతోందని, బావ గారికి అక్కంటే ప్రాణమనీ అమ్మకి తెలుసు. వెయ్యేళ్ళకీ అలాగే ఉండాలంటుంది. కాని అప్పుడప్పుడైనా; ఆ కులాసా తిరుగుళ్ళు ఆపేసి డబ్బు వెనకేసుకొని ఓ ఇల్లు కట్టుకుంటే బావుంటుందన్న ధోరణిలో అమ్మ మాట్లాడుతూనే వుంది: "మాయరోజులు వచ్చిపడ్డాయి. పెళ్ళైనా పదేళ్ళు కావస్తోంది. ఇంకా బిడ్డలెప్పుడు కలుగుతుందో...." అంటూనే ఉంది. "కాలం నాటి పిల్లలూ లేక కాలం నాటి డబ్బూ లేక, ముసలితనంలో ఎన్ని బాధలు పడతారో" అని భయపడుతూనే ఉంది.

మంచం మీద వాలుదామని, మంచం దగ్గరగా వెళ్లాను. శారద పెట్టె మంచం కిందనే ఉంటుంది. కాని, కొద్దిగా ముందుకి పొడుచుకొచ్చినట్టుంది, కాలికి తగిలింది. వొంగి ఆ పెట్టెని లోపలికి నెట్టబోయి పెట్టె తెరిచి చూద్దామనే కోరిక కలిగింది. వెనక్కి తగ్గకుండా ముందుకే లాగాను.

"ఏం కావాలి?"

ఉలిక్కిపడ్డాను, శారద గొంతు విని.

"ఏమీ లేదు!" అంటూ ఆ పెట్టెని లోపలికి నెట్టేసి లేచి నిలబడి ఇటు తిరిగాను.

బ్యాగ్ లోంచి డబ్బు ఒక ఉత్తరం తీసింది శారద.

ఉత్తరం వాళ్ళన్నయ్య "సాయంకాల బస్‌లో మా అన్నయ్య దగ్గర కెళ్తున్నాను—" అని చెప్పేసి డబ్బుతో సహా అమ్మ దగ్గరకెళ్ళి పోయింది.

ఉత్తరం చదువుకున్నాను. వాళ్ళ వదినెగారు రాసింది, "మీ అన్నయ్య గారికి ఒంట్లో ఏమీ బాగు లేదు. వీలుంటే ఒకసారి వచ్చి చూచి వెళ్ళు. ఇదే టెలిగ్రాం అనుకో..." అని సారాంశం.

రెండు నిముషాల్లో వెనక్కి వచ్చేసింది శారద "మామయ్య గారేరి?" అంటూ.

"డాబా మీదున్నట్టున్నారు" అన్నాను.

ఆయన్తో చెప్పేసొస్తాను. బస్‌స్టాండ్ దాకా వస్తారు గాని. భోంచేసుకోండి" అని నాతో చెప్పి వెళ్ళిపోయింది.


మీ కుటుంబ సభ్యుల అనారోగ్య బాధలతో, చిక్కులతో మీరు సతమవుతున్నారా?

# మీ ఇంట తప్పక ఉండాలి!

# డాక్టర్ సమరం రచనలు!

**సెక్స్-సైన్స్ మొదటిభాగం**

అడగటానికి సిగ్గు! చెప్పటానికి భయం, శరీరంలో వచ్చే మార్పులకి కంగారుపడే యువతీయువకుల (214) సెక్స్ సమస్యలకు పరిష్కారాలు.

**సెక్స్-సైన్స్ రెండవ భాగం**

తొలి రేయితోపాటు వచ్చే సెక్స్ సమస్యలకు కొత్తదంపతులకు కావలసిన (185) సలహాలు, వీటితోపాటు అన్ని సుఖవ్యాధుల లక్షణాలు – వాటి నివారణకు మార్గాలు.

**సెక్స్-సైన్స్ మూడవ భాగం**

స్త్రీల ఋతుబాధలు, గర్భిణీ సమయంలో గమనించవలసిన సెక్స్ జాగ్రత్తలు-వంశపారంపర్య వ్యాధుల గురించిన అపోహలు. 194 సమస్యలకు జవాబులు.

**సెక్స్-సైన్స్ నాల్గవ భాగం**

కుటుంబ నియంత్రణ పద్ధతులు, రకాలు– సెక్స్ వశీకరణలూ, సెక్స్-వయస్సు- రతిలో విపరీత ధోరణులు- 178 సమస్యల పరిశీలన.

**సెక్స్-సైన్స్ ఐదవ భాగం**

వయసు పెరుగుదలతోపాటు వచ్చే రకరకాల మానసిక సెక్స్ గొడవలు-లైంగిక ఆకర్షణలు స్పందనలూ- సెక్స్‌లో విపరీత ధోరణులు, విచిత్రాలు-177 సమస్యల పరిశీలన.

*[దాంపత్య దీపం (రెండు భాగాలు) త్వరలో]*

**సైన్స్-సెన్స్**

పప్పు తింటే చీము పడుతుందా? ఉప్పు తింటే రక్తపుపోటా? బల్లి పడిన ఆహారం విషతుల్యమా? వంకాయకూర వాతమా? నిత్యం ఎదురయ్యే ఇలాంటి అతిముఖ్యమైన 85 అపోహలకు తగిన జవాబులు.

**హెల్త్-సైన్స్**

వేసవి కాలంలో వచ్చే రకరకాల జబ్బులు? వర్షాకాలంలో వచ్చే జ్వరాలు శీతాకాలంలో వచ్చే ఉబ్బసాలు- యిటువంటి కాలం మార్పుకు వచ్చే సీజనల్ వారీ వ్యాధులకు (91) సులభ నివారణోపాయాలు.

**మనస్తత్వము-సైన్స్**

కొత్తగా పెళ్ళయిన అమ్మాయిలలో కదిపితే కన్నీరు ఎందుకని? అయిన దానికీ కానిదానికీ ఆవేశపడేవారిని ఉపశమింపచేయడం? అతిగారాబంతో పెంకివాళ్ళుగా తయారయిన వారిని మార్చడం? ముసలితనంతో రుసరుసలకు కారణాలేవిటి? ముట్లుడిగే వేళ కలిగే విసుగూ వివేక హీనం తప్పదా? ఇటువంటి 94 మానసిక సమస్యల విశ్లేషణ.

**పిల్లలు-ఆరోగ్యం**

పాపాయి పుట్టాక తొలి పుట్టిన రోజు వరకూ వచ్చే ఎన్నో రకాల చిన్న చిన్న అనారోగ్యాలూ, పెద్దల పాతకాలపు ఛాందస భావాలను ఎదుర్కొంటూ మా బాబు నవ్వాలి అనే ప్రతి తల్లికి ఆధునిక వైద్య విజ్ఞానాన్ని అందించే ఆరోగ్య నిత్య మంగళ సూత్రావళి.

అన్నిబుక్ స్టాల్స్ లోనూ దొరుకును

**నవభారత్ బుక్‌హౌస్**

కార్ల్‌మార్క్స్ రోడ్, విజయవాడ-2

శారద పెట్టె తెలుకుదామని, ఆరా తియ్యమన్న అక్క మాటకి విలువ ఇచ్చానని నా మీద నాకు చిరాకు వేసింది. ముప్పయ్యో తారీకుని తీసుకోవలసిన జీతం ముందుగానే (ఇరవై ఏడునే) తీసుకుని ప్రయాణం పెట్టుకుందంటే సెలవెన్ని రోజులు పెట్టింది- లాంటి ప్రశ్నలు ఏవో నన్ను బాధపెట్టడం మొదలెట్టాయి. అక్కడ ఉండటానికే బుద్ధి పుట్టలేదు, నేనూ వెళ్లాను.

శారద నాన్నగారి కాళ్లకు దండం పెట్టి లేచింది. చీర చెంగుతో కళ్ళు వొత్తుకుంది.

"నీలాంటి వాళ్ళని దేవుడు చల్లగా చూస్తాడమ్మా. ఏం భయపడకు" అన్నారు నాన్నగారు.

శారద మా అమ్మనీ నాన్నగార్నీ గౌరవంగా చూడ్డం ఎరుగుదును. కాని ఇలా భక్తిగా కాళ్ళకి దండాలు పెట్టడం కన్నీళ్ళు పెట్టుకోడం నాకు తెలిసినంతవరకు కొత్త చర్యలు. ఆశ్చర్యపడి చూశాను.

"ఏమిటి నాన్నారూ?" అన్నాను కంగారుగా.

"నువ్వు గర్వపడవలసిన వ్యక్తి, శారద!" అన్నారు నాన్నగారు చెదిరిన కంఠంతో.

"తొందరగా రండి. సాయంకాలమై పోతోంది. గంట పెర్మిషన్ పెట్టేనన్నమాటే గాని అంతా ఇక్కడే అయిపోయింది" అని నాన్నగారికి టాటా చెప్పినట్టు చెయ్యూపి కిందకి దిగిపోయింది శారద.

"వెళ్ళు వెళ్ళు!" అన్నారు నాకూ చేత్తోనే చెప్పారు నాన్నగారు.

o o o

కాఫీ పుచ్చుకోవడం-

చీర మార్చుకోడం-

ప్రయాణానికి కావలసిన వస్తువులు ఏరుకొని బ్యాగ్‌లో పెట్టుకోడం-

అన్నీ మూడు నిముషాల్లో పూర్తి చేసుకుంది శారద.

"అక్కకి కావలిసిన డబ్బు ఇంట్లోనే వుంది, నారాయణ రావుని అడగక్కర్లేదు"

"అక్క ఆరా తియ్యవద్దని శారద పెట్టె తెలకపోవడం శుద్ధ పొరబాటు"

"బావగారికి ఏం సుస్తీ శారద ఎప్పుడు తిరిగి రాగలుగుతుంది?"

"అక్కకి డబ్బు ఇస్తే తిరిగి ఇస్తుందా?"

ఇలాటివి ఆలోచించుకుంటూ నేను సిద్ధమయ్యాను.

o o o

రిక్షా ఎక్కేవరకు శారద ఏమీ మాట్లాడలేదు.

"మూడు రోజులు సెలవు పెట్టాను"

"వెళ్ళగానే ఎక్కడున్నా వయినా ఫోన్ చెయ్యి; మీ అన్నయ్య ఆరోగ్యం గురించి. ఈ రాత్రి చెయ్యగలనంటే రమణయ్య గారింట్లో వెయిట్ చేస్తాను. రేపు ఉదయమైతే తొమ్మిది గంటలకి ఆఫీస్‌కెళ్తాను"

"రేపే-"

"ఓకే-"

"ఈ రాత్రి మీ నాన్నగార్నడగండి, కొన్ని ముఖ్యమైన సంగతులు చెప్తారు..."

"నువ్వు నాన్నగారి కాళ్ళకి దండం పెట్టడం చూడగానే అనుకొన్నాను- ఏదో వుందని"

"తప్పా?"

"తప్పు కాదు గానీ, అరుదుగా చేసే పని కదా"

"అసలు రోజూ ఆయన కాళ్ళ మీద పడాలి. ఆయన దేవుడు!"

నాకు నవ్వొచ్చింది.

"ఓ విధంగా మీరూ దేవుడే లెండి. ఇన్నాళ్ళయినా మీరు నన్ను ఒక ముఖ్యమైన ప్రశ్న అడక్కుండా వూరుకున్నారు-"

ఆ ప్రశ్నేమిటో అర్థమైపోయింది. అది అక్క లేవదీసిన ప్రశ్నే!

"ఇవాల్టితో అప్పు తీరిపోయింది. కనక నాకు ధైర్యం వొచ్చింది"

"అ-ప్పా-"

"ఔను... మామయ్యగారు చెప్తారన్నాను... పోన్లెండి. ఆయన్నెందుకు హింస పెట్టడం. నేనే చెప్తాను-"

o o o

నా చెవుల్ని నేనే నమ్మలేకపోతే ఎలాగ?

అలాగే నా మనసులో మనసై, మా ఇంట్లోనే దీపమై మూడేళ్ళపాటు ఒక్క పొల్లు మాట అనకుండా అనిపించుకోకుండా, ఒక్క నిరర్థకమైన చర్యకు పాల్పడకుండా వున్న శారద మాట కూడా నేను నమ్మవలసిందే-

తొమ్మిదేళ్ళనాడు హటాత్తుగా ఓ సాయంకాలం మా ఇంటికొచ్చి రాత్రి చాలా సేపు నాన్నగారొక్కరితోనూ మాట్లాడి రాణి పెళ్ళి తనతో నిర్ణయం చేయించుకున్న బావగారు.... తనకి కూడా కట్నం అంటే వెగటేనని, అయితే ఓ పదివేలు తప్పనిసరిగా తీర్చవలసిన అప్పు ఉందని, ఆ మాత్రం సొమ్ము కోసం రాణిని వొదులుకోలేనని, ముందు ఆ సొమ్ము ఎలాగో సమకూరిస్తే అది తనే తీర్చుకుంటానని నాన్నగార్ని ఒప్పించాడట-

ఆ అప్పు తీసుకోడం రహస్యంగా జరిగింది. నాన్నగారు ఎంత వెసులుబాటు చేసుకొని తీర్చినా నా పెళ్ళి నాటికి అది వడ్డీ మీద వడ్డీ చేర్చుకుని ఇంకో తొమ్మిదివేలకి తేలిందట. ఆ అప్పు తీర్చడంలో తన బాధ్యత ఉంటుందని వాగ్దానం చేసిన బావగారు యాత్రలు చెయ్యడం, స్కూటర్ కొనుక్కోడం లాంటి ఆకర్షణల్లో పడిపోయి-

"ఇద్దరూ ఉద్యోగాలు చేసుకుంటున్నారు కనక ఈ అప్పు కోడలు తీరుస్తుందిలే" అనుకొన్న నాన్నగారికి, శారద, తను ఈ ఇంట్లో కాలు పెట్టిన వారం రోజుల్లోనే, తన పెళ్ళి కోసం తను పని చేస్తున్న బ్యాంక్‌లో తీసుకున్న అప్పు పదివేలు యథాతథంగా వప్పగించి- ఈ నెల నుంచీ నా జీతంలో దాదాపు మూడు వందలు కోత ఉంటుందని ఇది మూడేళ్ళుంటుందని చెప్పిందట...

"అయితే కట్నాలు ఇవ్వకూడదు, పుచ్చుకోకూడదు అనే సూత్రాన్ని నాన్నగారు పాటించారా లేదా?" అన్నాను.

"పెద్దవారు ఆయన ఆ సూత్రాన్ని నమ్మారు. కాని బావగారూ నేనూ పడనిచ్చినట్టు లేదు" అంది శారద—